క్లుప్తంగా

ప్రొసీడింగ్ అందజేత



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆమె స్వగృహంలో ప్రొసీడింగ్ కాపీని ముదిరాజ్ సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఇప్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ముసాపేటకు చెందిన వడ్ల వెంకటేశంకు రూ.27 వేలు, అబీద్ హుస్సేన్‌కు రూ.15 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం నారాయణఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు యాదుల్‌హుస్సేన్, పీఏసీఎస్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి తదితరులున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

నర్సాపూర్: వైశాఖ మాసం బహుళ అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని హనుమాన్ ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

అన్ని పనులు సకాలంలో చేపట్టాలి



నర్సాపూర్‌లో పర్యటిస్తున్న కమిషనర్, కౌన్సిలర్

నర్సాపూర్: కాలనీల్లో అన్ని పనులు సకాలంలో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం నుంచి పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలో ఒకటవ వార్డు కౌన్సిలర్ అశోక్‌గౌడ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. పలు కాలనీల్లో మురికి కాల్వలను పరిశీలించి, అన్నింటిని శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వీధి స్తంభాలకు లైట్లు బిగించాలని, ఇతర పనులను చేపట్టాలని తెలిపారు. ముళ్ల పొదలు తొలగించాలని చెప్పారు.

పశువైద్య సేవలపై ఆరా



అధికారులతో సిబ్బంది

నర్సాపూర్ రూరల్: గ్రామాల్లో పశువుల సంరక్షణకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని శుక్రవారం నర్సాపూర్‌లో ఉన్నత అధికారులు తనిఖీ చేశారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మూగజీవాలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. ఈ క్రమంలో మెదక్ జిల్లాలోని 1962 వాహనాలను రాష్ట్ర 1962 జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, ఎమర్జెన్సీ సూపర్‌వైజర్ మహేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

నర్సాపూర్ రూరల్: జాతీయ స్థాయి ఎన్ఎంఎంఎస్ అర్హత పరీక్షలో మండలంలోని పెద్ద చింతకుంట పాఠశాల చెందిన 6 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8వ తరగతి విద్యార్థులు పొరట్ల పూజ, కట్ట వైష్ణవి, ముద్దం నాగజ్యోతి, అక్షయ, భోగ సృజన, కసుబోయిన సౌమ్య జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి, మండల స్థాయిలో ప్రథమస్థానంలో ప్రతిభ కనబరిచారు. దీంతో వారిని ఎంఈఓ బుచ్చానాయక్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ పావని, ఉప సర్పంచ్ నాగరాజు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు అభినందనలు తెలియజేశారు.

సబ్సిడీపై ఎరువులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాల పనులు చేసి నష్టపోయాం

ఎస్ఎంసీ ఛైర్మన్లు, సర్పంచ్‌లు



ఈఈతో మాట్లాడుతున్న సర్పంచ్‌లు, ఎస్ఎంసీ ఛైర్మన్లు

అల్లాదుర్గం(మెదక్): మన ఊరు – మన బడి పనులు చేపట్టి పాఠశాలలను తీర్చిదిద్దాలని పాఠశాల పనులు చేస్తే నష్టపోయామని ఎస్ఎంసీ ఛైర్మన్లు, సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు – మనబడి పనులు చేసినందుకు తక్కువ బిల్లులు రావడంతో నష్టపోయిన పనులపై పీఆర్ అధికారులు ఎస్ఎంసీ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ ఛైర్మన్‌లు, సర్పంచ్‌లు మాట్లాడుతూ.. అధికారులు పనులు చేసే ముందు ఎస్టిమేషన్ ప్రకారం చేయాలని అవగాహన కల్పించక పోగా, వారు చేసిన తప్పులకు మేము మోసపోయామని అల్లాదుర్గం వచ్చిన పీఆర్ ఈఈ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడిచిన బిల్లులు రాలేదని కాన్షీరాం నగర్ పాఠశాల పనులు చేసిన రమేశ్ చెప్పారు. ముగ్గురు ఏఈలు మారడంతో సక్రమంగా రికార్డులు చేయక పోవడంతో నష్టల పాలవుతున్నామని తెలిపారు. లక్షా రూపాయలపైనే పనులు చేసి నష్టపోతే మిగతా పనులు ఎలా చేస్తామని చిల్వెర ప్రాథమిక పాఠశాల పనులు చేసిన రంజిత్ అన్నారు. లాభం రాకున్న అధికారుల నిర్లక్ష్యంతోనే నష్టపోయినట్లు చెప్పారు. ఇతర పనులు ఉంటే చేస్తే నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పీఆర్ ఈఈ సత్యనారాయణ అన్నారు. ఎస్టిమేషన్ ప్రకారం ఒక్క రూపాయి నష్టపోకుండా చూడాలని అల్లాదుర్గం డీఈఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దశరథ్, సర్పంచ్‌లు రాజు, బేతయ్య తదితరులు ఉన్నారు.

అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని నవాబుపేటలోని అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. కొన్ని రోజుల నుంచి అసైన్డ్ భూమి సర్వే నంబర్ 244లో జేసీబీలతో తవ్వకాలు చేస్తు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా.. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇక్కడ రాత్రింబవళ్లు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూముల్లో నుంచి మట్టి తవ్వకాలు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై జిల్లా ఉన్నతధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌చారి వివరణ కోరగా.. నవాబుపేటలోని అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్న విషయం నాదృష్టికి రాలేదన్నారు.

వైద్య సేవలు అభినందనీయం

శివ్వంపేట(నర్సాపూర్): పేద ప్రజల కోసం గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పాంబండ ఎంపీటీసీ సత్తిరెడ్డి, సర్పంచ్ బాబురావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని ఉసిరికపల్లి పంచాయతీ కొట్టాలలో శుక్రవారం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని వైద్య శిబిరం నిర్వాహకుడు పాస్టర్ కరుణాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, వైద్యులు కెనెడి, జేమ్స్, రవి, రమేశ్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మండల ప్రత్యేకాధికారి జమ్లానాయక్



నిల్వ నీటిని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి జమ్లానాయక్

టేక్మాల్(మెదక్): పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని మండల ప్రత్యేకాధికారి జమ్లానాయక్ అన్నారు. శుక్రవారం టేక్మాల్ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం భాగంగా ఇంటింట తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలను తొలగించుకోవాలని, కాల్వల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు. నీటి తొట్లు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వలేకుండా చేసుకుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు సెంటర్‌ను తనిఖీ చేసి రైతులను, ఐకేపీ సెంటర్ సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రియాజొద్దీన్, గ్రామ పంచాయతీ ఈఓ కమల, ఐకేపీ సీసీ దుర్గా గౌడ్, పంచాయతీ కార్యదర్శి హజ్మీర్, అంగన్‌వాడీ టీచర్ నర్సమ్మ, ఆశ వర్కర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించిన సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ రోజుల తరబడి నీటి నిల్వలను ఉంచే తొట్లు, ప్లాస్టిక్ డ్రమ్ముల్లోని నీటిని కనీసం వారానికి ఒకసారి తొలగించి శుభ్రం చేసుకోవాలని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఆశవర్కర్లు అరుణ, లలిత ఉన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలి



సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సాపూర్: ప్రజా వర్గ పోరాటాలు చేయడంలో పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు చెప్పారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని నర్సాపూర్‌లో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు హన్మంత్, మహేశ్, అనిల్, శ్రీకాంత్, చందు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



అల్లాదుర్గంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

అల్లాదుర్గం(మెదక్): ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలకు పేస్కేల్ ప్రకటిస్తూ కెబినెట్‌లో తీర్మానం చేయడంపై శుక్రవారం అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నేతలు రాజేశ్, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తు, వివిధ శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాపన్నపేటలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ నాయకులు దుర్గయ్య, సురేశ్, పరశురాంరెడ్డి, సంధ్య, స్వప్న, సమత, స్రవంతి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక**

రేగోడ్(మెదక్): స్థానిక మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న గువ్వల నందీశ్వర్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ శుక్రవారం తెలిపారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి నాలుగేళ్లు ప్రతీ సంవత్సరం రూ.12వేలు స్కాలర్‌షిప్ అందుతుందని చెప్పారు. దీంతో నందీశ్వర్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో ..

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బండోజు భానుప్రసాద్ నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం సత్యం తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

◆ **'నాగ్సాన్‌పల్లి వారికే చైర్మన్ పదవి ఇవ్వాలి'**

పాపన్నపేట(మెదక్): ఏడుపాయల ఆలయ పాలక వర్గ చైర్మన్ పదవి నాగ్సాన్‌పల్లి గ్రామస్తులకే ఇవ్వాలని యువజన కాంగ్రెస్ నాయకుడు భరత్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఏడుపాయల పుణ్యక్షేత్రం నాగ్సాన్‌పల్లి పంచాయతీ పరిధిలో ఉందని, గ్రామానికి దుర్గమ్మ ఆలయానికి దగ్గరి సంబంధం ఉందన్నారు. ఆనాది నుంచి ఆలయంలో పూజలు, సేవలు, చేసిన చరిత్ర గ్రామస్తులకే ఉందన్నారు. గత ప్రభుత్వాలు నాగ్సాన్‌పల్లి గ్రామస్తులకే చైర్మన్ పదవి ఇచ్చాయని చెప్పారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం పాత సంప్రదాయాలను తుంగలోకి తొక్కి, గ్రామస్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించి నాగ్సాన్‌పల్లి గ్రామస్తులకు చైర్మన్ పదవి ఇవ్వాలన్నారు.

◆ **విరాళం**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సలాబత్‌పూర్ పంచాయతీ కొత్తపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తరఫున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం రూ. 15వేలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి ఆవుల రాజిరెడ్డి విరాళం అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

◆ **చెట్లతిమ్మాయిపల్లిలో బూత్ కమిటీ ఎన్నిక**

చేగుంట(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని చెట్లతిమ్మాయిపల్లిలో బూత్ కమిటీ ఎన్నికలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంగళరావు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ బూత్‌కమిటీ అధ్యక్షుడిగా నర్సాగౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్‌నాయక్, ఎంపీటీసీ హోలియానాయక్, జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేశ్, ఉపసర్పంచ్ ముఖేశ్‌గౌడ్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

◆ **మత్స్య సంఘం చైర్మన్ నియామకంపై హర్షం**

పాపన్నపేట(మెదక్): మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమాఖ్య చైర్మన్‌గా తెలంగాణ ముదిరాజ్ మహాసభ సలహాదారులు పిట్టల రవీందర్‌ను నియమించడంపై పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **పరామర్శ**



రామాయంపేట(మెదక్): నార్సింగికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీపతిరావు సతీమణి లక్ష్మి మూడు రోజుల క్రితం మృతి చెందాడు. దీంతో ఆయనను శుక్రవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఎంపీ వెంట జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బాబు, రైతుబంధు మండలాధ్యక్షుడు లింగారెడ్డి, నార్సింగి సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు రాజశేఖర్, తదితరులున్నారు.

◆ **కొనుగోలు కేంద్రాలకు ఐదు వాహనాలు**

నర్సాపూర్: కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించేందుకు శుక్రవారం ఐదు వాహనాలు సమకూర్చినట్లు అధికారులు చెప్పారు.

◆ **మంత్రి దిష్టిబొమ్మ దహనం**

నర్సాపూర్: తమను అవమాన పరిచేలా రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శుక్రవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కదారి నాగరాజు, శ్రీకాంత్, రాంచందర్, యాదగిరి, రమేశ్, అనిల్, భీమ్, శ్రీకాంత్, చందు, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు**

మెదక్ మున్సిపాలిటీ: రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్‌గా పిట్టల రవీందర్ ముదిరాజ్ ఎన్నిక కావడంపై మెదక్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా అధ్యక్షుడు మానెగళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహితంచిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముదిరాజుల సమస్యల కోసం తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్గా పిట్టల రవీందర్‌ను ఎన్నిక చేయడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశం, జిల్లా కార్యదర్శి సంతోశ్, శ్రీకాంత్, సుధాకర్, కృష్ణ, కోశాధికారి సురేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణుమూర్తి ఉన్నారు.

◆ **ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిద్దాం**

నిజాంపేట(మెదక్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రతిఘటించాలని ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ పిలుపునిచ్చారు. పరిరక్షణ కరపత్రాలను విడుదల చేసి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25న హైదరాబాద్‌లో ఉపాధి హామీ పరిరక్షణ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్, కిషన్, రాజయ్య పాల్గొన్నారు.

◆ **శిక్షణ శిబిరం పరిశీలన**

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లో వారం రోజులుగా కొనసాగుతున్న బేస్‌బాల్ శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి సందర్శించారు. శుక్రవారం క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న బేస్‌బాల్ శిక్షణలో క్రీడాకారులతో మాట్లాడారు. వీరి వెంట కోచ్ గోవర్ధన్ ఉన్నారు.

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సర్టిఫికెట్లతో క్రీడాకారులు, అధికారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రస్తుత తరుణంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందని చిలప్‌చెడ్ ఎంపీపీ వినోదరెడ్డి అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ శశిప్రభ సమక్షంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వినోదరెడ్డి, తహసీల్దార్ ముసాద్దిక్, ఎస్ఐ మహ్మద్‌గౌస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జిల్లా స్థాయిలో అదేవిధంగా రాణించి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలన్నారు. మైదానంలో క్రీడలు ఆడడంతోనే యువకులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, శీలాంపల్లి సర్పంచ్ కవిత, చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల హెచ్ఎం విఠల్, ఎంపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యాంకుమార్, కార్యదర్శులు కృష్ణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంలో తేమ లేకుండా చూసుకోవాలి



చిలప్‌చెడ్(నర్సాపూర్): ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ రమ్య



కొల్చారం(నర్సాపూర్): ధాన్యం తూకాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యంలో తేమ ఎక్కువ లేకుండా చూసుకోవాలని ఇన్‌చార్జ్ ఏఈఓ రమ్య అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చిట్కుల్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు కుమరస్వామి, బాలకృష్ణ, శ్రీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా వరి ధాన్యం తూకంలో వ్యత్యాసాలు, ధాన్యం రవాణాలో ఎదురవుతున్న ఇబ్బందులపై రైతుల ఫిర్యాదు మేరకు శుక్రవారం తహసీల్దార్ చంద్రశేఖర్ రావు పలు ప్రాంతాలను తనిఖీ నిర్వహించారు. రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎంత మేర తూకం వేస్తున్నారన్న విషయమై ప్రత్యక్షంగా రైతుల సమక్షంలో ధాన్యం తూకం వేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ధాన్యం తూకం వేయాలని, అక్కడి కొనుగోలు కేంద్రం సిబ్బందికి చెప్పారు. అక్కడి నుంచి ఎనగండ్ల గ్రామ పంచాయతీ దుంపలకుంటలోని శ్రీ బాలాజీ బిన్నీ రైస్ మిల్లును సందర్శించి మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలని రైస్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. అధిక తూకం వేయాలంటూ రైతుల నుంచి ఏమాత్రం ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకుంటామని అక్కడి యజమాన్యాన్ని హెచ్చరించారు. రైతులు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం చెప్పాలని రైతులకు సూచించారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా శివ్వంపేట



అన్నదానం ప్రారంభిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): రానున్న కాలంలో ఆధ్యాత్మిక కేంద్రంగా శివ్వంపేట నిలుస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నదానం ప్రారంభం

దివంగత రామవ్వ అంజయ్యగుప్తా జ్ఞాపకార్థం వారి కుమారుడు పబ్బ రమేశ్‌గుప్తా ప్రతీ అమావాస్య రోజు ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. అందుకు సంబంధించి అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ, ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ బగలాముఖి ఆలయ నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, వేణుగోపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వాలి



నర్సాపూర్- హైదరాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా చేస్తున్న రైతులు

నర్సాపూర్ రూరల్: పైడి శ్రీధర్‌గుప్తా రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వాలంటూ శుక్రవారం నర్సాపూర్ – హైదరాబాద్ జాతీయ రహదారులు కొండాపూర్ గేటు వద్ద కాగజ్ మద్దూర్, కొండాపూర్ గ్రామ రైతులు రాస్తారోకో చేశారు. దీంతో రెండు వైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కాగజ్ మద్దూర్‌లోని శివ సాయి రైస్‌మిల్, నర్సాపూర్‌లోని శ్రీపాద రైస్ మిల్, పెద్ద చింతకుంటలోని వెంకటేశ్వర రైస్ మిల్లు వెంటనే తెరిపించాలని వారు డిమాండ్ చేశారు. పైడి శ్రీధర్ గుప్తా ప్రతీ ఏటా తనకు ఉన్న మూడు రైస్‌మిల్లుల ద్వారా నర్సాపూర్ మండలంలో ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూసుకునే వారని అన్నారు. కొంతమంది రైస్‌మిల్ వ్యాపారులు శ్రీధర్ గుప్తాపై లేనిపోని ఆరోపణలు చేసి మూడు రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వకుండా చేశారని రైతులు ఆరోపించారు.ఈ ధర్నాలో కాగజ్ ముద్దు మాజీ సర్పంచ్ శంకరయ్య, కాగజ్ ముద్దుర్, కొండాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు. నర్సాపూర్ ఎస్ఐ శివకుమార్ రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో వారు శాంతించి రాస్తారోకో, ధర్నా విరమించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



రేగోడ్(మెదక్): మాట్లాడుతున్న ఏఓ జావిద్



నర్సాపూర్‌లో విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

రేగోడ్(మెదక్): నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ జావిద్ హెచ్చరించారు. మండల కేంద్రం రేగోడ్‌లోని రైతువేదిక కార్యాలయంలో శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఆర్‌పీ ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

కొల్చారం(నర్సాపూర్): రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత విత్తన డీలర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కౌడిపల్లి ఏడీఏ పద్మజ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఓ శ్వేత కుమారి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి మండలంలోని విత్తన రేషన్ డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి మందులను, విత్తనాలను పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడీ సురేఖ, ఎస్ఐ శివకుమార్ విత్తనాల దుకాణాల వ్యాపారాలను హెచ్చరించారు. రైతు వేదికలో విత్తనాల దుకాణాల వ్యాపారులతో సమావేశం నిర్వహించి, దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏవో అనిల్ కుమార్, ఆత్మ ఏటీఎం హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): ఫర్టిలైజర్ డీలర్లు, వ్యాపారులు ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బాలరాజు, ఇన్‌చార్జ్ ఏఓ రాజేష్‌కుమార్‌లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈఓలు మమత, భవానీ తదితరులున్నారు.

తూప్రాన్: రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి గంగుమల్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని విత్తన దుకాణాలను ఎస్ఐ సురేశ్‌కుమార్‌తో రికార్డులు, తనిఖీలు చేపట్టారు

నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతు వేదికలో మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు చెందిన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నకిలీ విత్తనాలు విక్రయించే ముఠాలు రాష్ట్రంలో తిరుగునట్లు ప్రభుత్వం హెచ్చరించిన విషయాన్ని రైతులకు వివరించారు.